మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
Phone : 2564353, Fax : 0891 2569004

# విజయభాను


Star Facilities
with
Economic
Price
@ 1399/-
Hotel
VB Grand
Centrally
located
with good
hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, ఆదివారం 07-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 24 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# శ్రద్ధాంజలి



## డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి

**అధ్యక్షులు, గీతం**

అమృతమూర్తి, నిత్య చైతన్యశీలి, దార్శనికుడు
మా గీతం విద్యాసంస్థల మార్గదర్శికి మా అశ్రునివాళి

ఆయన ఆశయాల సాధనకు పునరంకితమవుతూ
శోకతప్త హృదయాలతో...

## గీతం (డీమ్డ్ యూనివర్శిటి)

విశాఖపట్నం ♦ హైదరాబాద్ ♦ బెంగుళూరు

Website : www.gitam.edu

# చంద్రన్న భీమా పేదలకు ఎంతో ప్రయోజనం

## మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : చంద్రన్న భీమా వలన పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శనివారం 29వ వార్డు పరిధిలో పళ్ళ సూరప్పడు అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులకు చంద్రన్న భీమా పథకం ద్వారా వచ్చిన లక్షా 95వేలు రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ చంద్రన్న భీమాతో నిరుపేదల జీవితాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలుగులు నింపుతున్నా రన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో చంద్రన్న భీమా పథకాన్ని అమలు చేస్తున్నార న్నారు. 18సంవత్సరాలు నుండి 70 సంవత్సరాల లోపు వయస్సు ఉండే ప్రతీ ఒక్కరూ ఈపథకంలో చేరవచ్చునని వివరించారు. రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉండికూడా ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ కోంద్రు శ్రీనివాసరావు, 30వ వార్డు కౌన్సిలర్ మైలపల్లి పైడిరాజు, 29వ వార్డు తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి



విజయనగరం : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పిలుపునిచ్చారు. 23వ వార్డు పరిధిలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లా డుతూ రోజురోజుకు పర్యావరణం కలుషితం అవుతోందని, మొక్కలు పెంపకం ద్వారానే దానిని నియంత్రిం చొచ్చనన్నారు. ప్రతీ ఒక్కరూ రెండు మొక్కలు చొప్పున నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. పురపా లక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నాలుగువేల మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మేకా అనంతలక్ష్మి, కరణం విజయలక్ష్మి, పిన్నింటి కళావతి, తెలుగుదేశం పార్టీ నాయకులు మేకా విశ్వేశ్వరుడు, పిన్నింటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులుపట్ల విద్యార్ధుల అవగాహనకు 'ఓపెన్ హౌస్'



విజయనగరం : విజయనగరం పట్టణ ఇన్‌స్పెక్టర్ వి.చంద్రశేఖర్ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల భాగంగా శనివారం విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్‌లో పోలీసు విధుల పట్ల విద్యార్ధులకు అవగాహన కల్పించడానికి "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా 'ఓపెన్ హౌస్'లో పోలీసుల త్యాగాలను వివరించడంతోపాటు, విధి నిర్వహణలో పోలీసుశాఖ ఉపయోగిస్తున్న వివిధ ఆయుధాల పనితీరు, నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసుశాఖ ఏవిధంగా ఉపయోగించిలో తెలిపారు. కమ్యూనికేషన్ వ్యవస్థ, నేరస్థలం నుండి వేలిముద్రల సేకరణ, రక్త నయూనాల సేకరణ, లాక్డ్ హౌస్ మేనేజ్‌మెంటు సిస్టమ్ ద్వారా నేరస్థులను ఏవిధంగా పట్టుకోవచ్చునన్న విషయాపై విద్యార్ధులకు వివరించారు. అలాగే పోలీసు స్టేషన్‌లో ఉండే రికార్డులు, వాటి వివరాల గూర్చి, నేరస్తులకు వేసే శిక్షలు ట్రాఫిక్ నియమాలపై వివరించి విద్యార్ధులకు అవగాహన కల్పించారు. విద్యార్ధులు ఆయుధాల పనితీరును, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలును ఆసక్తికరంగా పరిశీలించి, వాటి గురించి విపులంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ చంద్రశేఖర్, ఎస్సై నరేష్, ఇతర పోలీస్ సిబ్బంది, పాఠశాలల విద్యార్ధులు పాల్గొన్నారు.

# రావికమతంను కరువు మండలంగా ప్రకటించాలి

రావికమతం : రావికమతాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 నుంచి 59శాతం మధ్యలో వర్షపాతం నమోదు కావడంతో మెట్టు ప్రాంతాల్లో నాట్లు ఎండిపోతున్నాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో నాట్లు వేసే సమయం కూడా మించిపోవడంతో రైతులకు ఏం చేయాలో తెలియడం లేదన్నారు. ఈ నేపథ్యంలో మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**మొదటి పేజీ తరువాయి**

# ఓటు బ్యాంకు నాటకాలొద్దు

ఉద్యోగులకు 26వారాల మాతృత్వ సెలవులు ఇచ్చామని, త్రిపుల్ తలాక్ బాధితులకు విముక్తి కలిగించడంతోపాటు మహిళల భద్రతకోసం కృషి చేసామని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఇళ్లు, తాగునీరు, సాగు నీరు, గ్యాస్ కనెక్షన్లు అందించామని తెలిపారు. తాను కూడా పార్టీ కార్యకర్తనేనని అన్నారు. కింది స్థాయి నుంచి పార్టీ గెలుపుపై దృష్టి పెట్టాలని, బూత్‌లలో గెలిస్తే రాష్ట్రంలో గెలిచినట్లేనని వెల్లడించారు. ముఖ్యమంత్రి వసుంధర రాజే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రాజస్థాన్ గౌరవ యాత్రను అజ్మేర్‌లో ఆయన ముగించారు.

# ఎంవివిఎస్ మూర్తి భౌతిక కాయానికి అంత్యక్రియలు నేడే

తాటిచెట్లపాలెం, సంపత్ వినాయకుని గుడి, మూర్తి బంగ్లా వద్దకు మృతదేహాన్ని తరలిస్తారు. స్థానికుల సందర్శనార్థం భౌతిక కాయాన్ని 2.45 నిముషముల వరకు ఉంచి అక్కడి నుంచి బయలుదేరి హెచ్ఎస్‌బిసి (సిరిపురం), 3 టౌన్, శాంతి ఆశ్రమం, బీచ్ రోడ్డు మీదుగా గీతం కళాశాల చేరుకుని అనంతరం అంత్యక్రియలు నిర్వహించబడును. మూర్తి భౌతిక కాయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఇతర మంత్రులు, అధికారులు చివరి చూపుగా విచ్చేయనున్నారు. మూర్తి కుమారులు రామారావు, లక్ష్మణరావు, కుమార్తె భారతిలు ఈ విషయమై పత్రికా ప్రకటన విడుదల చేసినట్లు విశాఖ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు తెలిపారు.

# టీ-సహా 5 రాష్ట్రాల్లో ఎన్నికల నగారా

**ఓట్ల లెక్కింపు:** డిసెంబర్ 11,

***ఆ కేసు ఓటర్ల జాబితా పైనే: రావత్***

తెలంగాణలో ఓటర్ల జాబితాకు సంబంధించి కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా.. ఎన్నికల షెడ్యూల్ ఎలా ప్రకటిస్తారనే సందేహాలు వ్యక్తమయ్యాయి. కేసు ఓటర్ల జాబితాకు సంబంధించింది మాత్రమే. ఓటర్ల జాబితాను సరిచేయడానికి తగినంత సమయం ఉంది. ఓటర్ల జాబితాకు సంబంధించి కోర్టుకు అన్ని వివరాలనూ నివేదిస్తాం. మిజోరాం, తెలంగాణ రాష్ట్రాలకు ఎన్నికల సంఘం వెళ్లాల్సి ఉంది. త్వరలోనే రెండు రాష్ట్రాలకు వెళ్తాం. రావత్ అని వివరించారు.

అసెంబ్లీ రద్దయిన రాష్ట్రాలకు ఆర్నెల్ల లోపు ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొన్నదని, తెలంగాణకు సంబంధించిన ఓటర్ల జాబితా అంశంపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందన్నారు. తెలంగాణలో ఈ నెల 8న ఓటర్ల జాబితా అందాల్సి ఉందని, 12న ఓటర్ల జాబితాను ప్రకటించాలని తాము నిర్ణయించినట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ వెల్లడించారు. గత నెల 6న తెలంగాణ అసెంబ్లీ రద్దుకావడంతో తెలంగాణలో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉందని, మిగతా రాష్ట్రాల్లో ఇప్పటినుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని అన్నారు. డిసెంబర్ 15నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని వెల్లడించారు.

మిజోరాంలో అభ్యర్థుల ప్రచార ఖర్చు రూ.20లక్షలు, మిగతా మూడు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఖర్చును రూ.28లక్షలు మించకూడదని నిబంధన విధించారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌లను సిద్ధం చేసినట్టు చెప్పారు. ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని ఈ ఎన్నికల్లో అమలులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ప్రతి పోలింగ్‌కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు.

# కోర్టుకు వెళ్లకుండా రీకాల్‌కు బాబు మొగ్గు?

కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల తదితర అంశాలపై చర్చించారు. బాబ్లీ పోరాటంలో ధర్మాబాద్ కోర్టు ఇచ్చిన నాన్ బెయిలబుల్ వారెంట్‌పై హాజరు కావాలా? వద్దా? అనే అంశంపై కూడా ఈ భేటీలో కీలక చర్చ జరిగింది. ధర్మబాద్ కోర్టుకు భారీ ర్యాలీతో హాజరైతే బాగుంటుందని చంద్రబాబుకి ఇప్పటికే కొందరు మంత్రులు సూచించారు. కోర్టుకు వెళ్లకుండా రీకాల్ పిటిషన్ వేయాలని పలువురు కోరారు. చిన్న కేసులకు సీఎం స్థాయి వ్యక్తి ఎందుకు హాజరు కావాలని సీనియర్ మంత్రులు సూచించారు. అందరి సూచనలు పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు.. చివరికి రీకాల్ పిటిషన్ వేసేందుకే మొగ్గు చూపినట్లు సమాచారం.

సీఎంతో సమావేశమైన వారిలో మంత్రులు కళా వెంకట్రావు, యనమల, అచ్చెన్నాయుడు, నారాయణ, నక్కా ఆనంద్ బాబు, దేవినేని ఉమ, అమర్నాథ్ రెడ్డి, ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ తదితరులున్నారు.

## బీజేపీ అన్యాయాన్ని ఎదుర్కోండి

చంద్రబాబు వ్యాఖ్యానించారు. బీజేపీ ఇమేజ్ దేశవ్యాప్తంగా బాగా పడిపోయిందన్నారు. డీమానిటైజేషన్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. బ్యాంకులపై ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీశాయని ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులకు ఆర్థిక రంగంపై సరైన అవగాహన లేదన్నారు. తాత్కాలిక లాభాల కోసం కక్కుర్తిపడ్డారని సీఎం మండిపడ్డారు.

# ఏబిఎం కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గిరిబాబు

నర్సీపట్నం : 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఏబిఎం కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు సూచించారు. శనివారం నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఓటరు నమోదపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గిరిబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన, ఓటరు కార్డు లేని విద్యార్థులు ఓటరుగా నమోదు చేయించుకొనుటకు గాను ఫారంలు సరఫరా చేయబడిందన్నారు. ఈ కార్యక్రంలో సీనియర్ అధ్యాపకులు సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు పించన్లు పంపిణీ



అచ్యుతాపురం : మత్స్యకారులకు యల మంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శనివారం మండల కార్యాలయంలో పించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజన రమేష్ కుమార్, జడ్పీటిసి జనపరెడ్డి శ్రీని వాసరావు, ఎంపిడిఓ బలరాముడు, వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, మేరుగు బాపు నాయుడుమత్స్యకారులుతదితరులు పాల్గొన్నారు

## ప్రతిభా పురస్కారాలకు ఇద్దరు ఎంపిక

రోలుగుంట : కుసర్లపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 2017-2018 సంవత్సరానికి పది పరీక్షల్లో అధిక మార్కులతో ఉత్తీర్ణులైన ఇద్దరు విద్యార్థులు ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా పురస్కారానికి ఎంపికైనట్టు హెచ్ఎం సాంబశివ రావు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో గొర్లె కృష్ణకుమారి, ఎం.అనిల్‌కుమార్ ఉన్నారని, వీరికి ప్రభుత్వం నుంచి ఒక్కొక్కరికి రూ.20వేల నగదుతో పాటు ప్రతిభా ధృవపత్రం, ట్యాబ్ అందుతాయని తెలిపారు. పురస్కారానికి ఎంపికైన వారికి పాఠశాలతరపున అభినందనలు తెలిపారు.

# రఫేల్‌పై జగన్, పవన్ నోరు మెదపరేం?

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే 2014లో కాంగ్రెస్‌కు పట్టిన గతే వచ్చే ఎన్నికల్లో భాజపాకూ పడుతుందని ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఏర్పాటు కావాల్సిన కేంద్ర విద్యా సంస్థలపై ఆయన శ్వేత పత్రం విడుదల చేశారు. అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ విభజన చట్టం ప్రకారం ఇచ్చిన హామీలే కాకుండా చాలా చేశామన్నారని, దీనిపై శ్వేతపత్రం విడుదల చేయమని ఆయన్ను కోరినట్టు మంత్రి చెప్పారు. జావడేకర్ స్పందించనందునే శ్వేతపత్రం విడుదల చేసినట్లు గంటా తెలిపారు. 7 విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్నారని, 2015 జనవరిలో ఐదు సంస్థలకు శంకుస్థాపన చేశారని ఆయన వివరించారు. ఐదు సంస్థలూ తాత్కాలిక క్యాంపస్‌ల్లోనే కొనసాగుతున్నాయని, శాశ్వత సిబ్బంది ఏ సంస్థల్లోనూ లేరని, తాత్కాలిక సిబ్బందితోనే అవి నడుస్తున్నాయని చెప్పారు. 17 విద్యాసంస్థలకు అవసరమైన భూమి, నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని.. లోటు బడ్జెట్‌లో ఉన్నా విద్యారంగంపై రూ.25 వేలకోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లు తెచ్చి రాజధానిలో వాటి క్యాంపస్‌ల ఏర్పాటుకు సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. కేంద్ర సంస్థలకు ఇప్పటివరకు ఆరు శాతానికి మించి నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని చెప్పారు. విభజన చట్టం, ప్రధాని మోదీ ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి అమలు చేయాలని గంటా డిమాండ్ చేశారు. రాష్ట్ర భాజపా నేతలతో పాటు వైకాపా అధ్యక్షుడు జగన్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు కేంద్రం హామీలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. విశాఖలో జగన్ పాదయాత్ర కొనసాగినా.. రైల్వే జోన్‌పై ఆయన డిమాండ్ చేయలేదన్నారు. ప్రత్యేకహోదా, రఫేల్ కుంభకోణంపై జగన్, పవన్ ఎందుకు నోరు మెదపడం లేదని మంత్రి నిలదీశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న పోరాటానికి జగన్, పవన్ మద్దతివ్వాలన్నారు.

# పోషణ్ అభియాన్ అమలులో జాతీయ అవార్డు

## మరో రెండు అవార్డులు



విజయనగరం : పోషణ్ అభియాన్ అమలులో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ అటవార్డు గెలుచుకుంది. జాతీయస్థాయిలో సెప్టెంబర్ మానాన్ని పోషణ మాసంగా ప్రకటించి ఆ నెలలో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో మాతా శిశు ఆరోగ్యం, పౌష్టికాహార లోపం, రకత్తహీనత అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించినందుకు ఈ అవార్డు వచ్చిందని జిల్లా కలెక్టర్ డా.ఎం.జవహర్‌లాల్ తెలిపారు. ఈ అవార్డును ఈ నెల న్యూఢిల్లీ చాకిణ్యపురిలోని అశోక్‌హోటల్, బ్యాంకెట్ హాల్‌లో ప్రధానం చేస్తారు. ఈ మేరకు తనకు ఆహ్వానం అందిందని ఆయన తెలిపారు. కుటుంబ ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, పట్టణ గ్రామీణ అభివృద్ధి శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయితీ రాజ్, వినియోగదారుల శాఖ, ఆహార ప్రజాపంపిణీ, ఆయుర్వేద శాఖలను సమన్వయం చేయటం జరిగిందని తెలిపారు. 5 ఏళ్ళలోపు పిల్లలు, గర్భిణీలకు బరువు తీయడం, పిల్లకు ఎదుగుదల పర్యవేక్షణ పత్రాలు పంపిణీ చేయడంపూర్వప్రాధిమిక విద్యా దినం నిర్వహించడం, పూర్తి అయిన అంగన్వాడీ భవనాలు ప్రారంభించడం, తక్కువ సంఖ్యలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను కలపడం,పరిశుభ్రత, పచ్చదనం పై కేంద్రాలను ఉంచడం, మహిళల, పిల్లల చేతులను శు భ్రంగా ఉంచేందుకు అభ్యాసం చేయడం, పోషక ఆహారతోటలు, వంటింటి తోటలు పెంపకంపై అవగాహన కల్పించడం బాలామృతం, తృణధానా& వంటల పోటీలు పెట్టడం, బాల సంజీవిని కార్యక్రమం చేయడం, తృణధాన్యాల వంటకాల పోటీలు, పాఠశాలలో, కళాశాలల్లో ప్రసంగాలు పెట్టడం, ఆహార ప్రదర్శనలు ఏర్పాటు కార్యక్రమాలు చేయడం వల్ల ఈ అవార్డు దక్కిందని ఆయన పేర్కొన్నారు. జాతీయ అవార్డుతో పాటు కన్వర్జెన్స్ కేటగిరిలో జిల్లాలోని భోగాపురం మండలం కొంగువానిపాలెం గ్రామానికి, ఇండివిడ్యువల్ ఎక్స్‌లెన్స్ కేటగిరిలో అదే మండలం అల్లాడపాలెం గ్రామ అంగన్‌వాడీ వర్కర్ సుంకరి శ్రీలక్ష్మికి అవార్డులు వచ్చాయని ఆయన తెలిపారు.

# మహిళలకు అందుబాటులో ప్రత్యేక కోర్టు: జస్టిస్ ప్రవీణ్ కుమార్

కాకినాడ : మహిళలపై వేధింపులు, హత్యా చారాల నిరోధం కోసం న్యాయ వ్యవస్థ పటిష్టవం తంగా పని చేస్తుందని హైకోర్టు న్యాయమూర్తి , తూర్పుగోదావరి జిల్లా ప్రోటోకాల్ జడ్జి సి.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. కాకినాడ బార్ అసోసి యేషన్ సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా చట్టాలను ఖచ్చితంగా అమలు చేసేందుకు న్యాయవ్యవస్థ కృతనిశ్చ యంతో ఉందన్నారు.ఈ మేరకుమహిళలకు మరింత సమర్ధవంతంగా న్యాయాన్ని అందించేం దుకు ప్రత్యేక జిల్లా కోర్టును కాకినాడకు కేటాయించనున్నట్లు చెప్పారు. అంతే కాకుండా జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే ఎస్సీ,ఎస్టీ నిరోధక విభాగానికి సంబందించిన కోర్టును కూడా కాకినాడలో జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంచ నున్నట్లు ప్రకటించారు.

మహిళలపై అత్యాచారాలు జరిగి నప్పుడు చట్ట పరంగా న్యాయాన్ని అందుబాటు లోనికి తీసుకొచ్చి నేరస్థులకు తగిన దండన విధించేందకు ఇండియన్ పీనల్ కోడ్‌లోని 376 సెక్షన్‌ను కఠినంగా అమలు చేసేందుకు ఈ ప్రత్యేక కోర్టు కృషి చేస్తుందన్నారు.పేద మధ్య తరగతి మహిళలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయ వ్యవస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

మరో అతిథి న్యాయమూర్తి జస్టిస్ ఎం.సీతారామమూర్తి మాట్లాడుతూ కాకినాడ బార్ అసోసియేషన్‌లో ఏకార్యక్రమం చేపట్టినా నిబద్ధతతో జరుగుతుందని ప్రశంసించారు.

# శ్రీచైతన్య విద్యార్థినికి ప్రతిభా పురస్కారం



ప్రతిభా పురస్కరం సాధించిన శ్రీచైతన్య విద్యార్థిని హిమప్రణీషా

నర్సీపట్నం : పదో తరగతిలో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థుల్లో శ్రీచైతన్య పాఠశాలకు చెందిన కొక్కుల హిమప్రణీషా ప్రతిభా పురస్కారాన్ని ఎంపికైందని సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఈ విద్యార్థినికి త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నగదు, ట్యాబ్, బంగారు పతకం, ప్రశంసాపత్రం బహుకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిభా పురస్కారానికి తమ విద్యార్థిని ఎంపికైనందుకు సంస్థ స్థానిక సంచాలకులు మాకిరెడ్డి రమణ, ఏజిఎం సురేష్‌లు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల కృషి వల్లే తమ కుమార్తెకు 10వ తరగతి పరీక్షల్లో పది పాయింట్లు(10/10) కైవసం చేసుకుందనీ, ప్రతిభా పురస్కారానికి ఎంపికైనందుకు ఎంతో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు శాంతికుమారి, సత్యనారాయణలు హర్షం వ్యక్త చేస్తూ శ్రీచైతన్య యాజమాన్యాల కృషిని అభినందించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ సురేంద్ర, సత్యప్రభ, మైథిలీ పాల్గొన్నారు.




# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 07-10-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 24 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఓటుబ్యాంకు నాటకాలొద్దు

- ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం
- అజ్మేర్‌లో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ



అజ్మేర్: కాంగ్రెస్ పార్టీవి చెత్త రాజకీయాలని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ కాంగ్రెస్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలని, మెరుపుదాడులపై కూడా వారు రాజకీయాలు చేసి సైనికులను అవమానించారని ధ్వజమెత్తారు. అనవసర భయాలు, అనుమానాలు సృష్టించే వారిని దూరంగా ఉంచాలని అన్నారు. అలాంటి వాళ్లు హాయిగా ఉండి మీ భయాలు, సందేహాలతో ఆడుకుంటారని.. అలాంటి మనుషులు, పార్టీల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ అబద్ధాలు చెప్తూ.. భయాలు సృష్టిస్తోందని అన్నారు. వారి హయాంలో జరిగిన అభివృద్ధి, మా హయాంలో జరిగిన అభివృద్ధిని పోలుస్తూ చర్చ జరుపుదాం రమ్మని ఆహ్వానిస్తే.. అలాంటి చర్చకు దూరంగా పారిపోతున్నారని మోదీ ఆరోపించారు. తాము సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కోసం ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ సమాజాన్ని విడదీస్తోందని ఆరోపించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. తమ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను మోదీ ప్రజలకు గుర్తు చేశారు. ఇది రైతుల ప్రభుత్వం అని అన్నారు. ఏటా రూ.62వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని అన్నారు. మహిళా తరువాయి 2లో..

## ఎంవివిఎస్ మూర్తి భౌతిక కాయానికి అంత్యక్రియలు నేడే

**హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రముఖులు**

విశాఖ సిటీ : విశాఖ పార్లమెంటు మాజీ సభ్యుడు, గీతం విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు, ప్రస్తుత ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి భౌతిక కాయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి విశాఖ విమానాశ్రయానికి నేటి ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. అనంతరం 8 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్ట్ నుండి తెదేపా నాయకుల ఊరేగింపుగా బయలుదేరి ఎన్ఏడి కొత్తరోడ్డు, తరువాయి 2లో..






### కోర్టుకు వెళ్లకుండా
## రీకాల్‌కు బాబు మొగ్గు?

అమరావతి : అందుబాటులో ఉన్న సీనియర్ మంత్రులు, ముఖ్య నేతలు, అడ్వకేట్ జనరల్‌తో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నివాస ప్రాంగణంలోని ప్రజా వేదికలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఐటీ దాడులు, తరువాయి 2లో..

### రఫేల్‌పై జగన్, పవన్
## నోరు మెదపరేం?

**ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు**

వార్త 2లో..

# బీజేపీ అన్యాయాన్ని ఎదుర్కోండి

- వారి కుట్రలు తిప్పికొట్టండి
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు బీజేపీ చేసిన అన్యాయాన్ని ఎదుర్కోవాలని ఎంపీలకు సీఎం చంద్రబాబు సూచించారు. చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల, రాజకీయ పరిణామాలు, పొత్తులపైనా చర్చించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు.. ఎంపీలకు పలు సూచనలు చేశారు. జాతీయస్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా మద్దతు కూడగట్టాలని సూచించారు. భావసారూప్య పార్టీలతో కలిసి పనిచేయాలని తెలిపారు. 36 ఏళ్లుగా టీడీపీ ఇదే రాజకీయ విధానంతో పనిచేస్తోందని వివరించారు. బీజేపీ.. టీడీపీపైకి ఒంటికాలితో వస్తోందన్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీయేతర పార్టీల సహకారం తీసుకోక తప్పని స్థితిని వెల్లడించారు. డెమోక్రాటిక్ కంపల్సన్ వల్లనే రాజకీయ పొత్తులని వివరించారు. పునర్విభజన చట్టం అమలు చేయలేదని, ప్రత్యేక హోదా ఇవ్వలేదన్నారు. ప్రజల్లో బీజేపీపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.

తెలంగాణలో టీడీపీతో పొత్తులేదని బీజేపీనే ఏకపక్షంగా ప్రకటించిందని గుర్తుచేశారు. టీడీపీని బలహీన పర్చే కుట్రకు అప్పుడే అంకురార్పణ జరిగిందన్నారు. జగన్, కేసిఆర్‌తో బీజేపీ రహస్య ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సమర్థమైన నాయకత్వాన్ని బలహీన పరిచే కుట్ర జరుగుతుందన్నారు. శివసేన, అకాలీదళ్, టీడీపీ అన్నిపార్టీలను బలహీన పర్చేలా కుట్రలు ఉన్నాయన్నారు. రాజకీయ కోణంలోనే ఐటి దాడులు జరిగినట్లు ప్రజలు భావిస్తున్నారని స్పష్టం చేశారు. దాడులతో భయోత్పాతం సృష్టించడం సరికాదని హితవు పలికారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో దాడుల తరహాలోనే.. ఏపీలో ఐటీ దాడులు చేస్తున్నారని చెప్పారు.

రేవంత్‌రెడ్డి అంశంతో మనకు ముడిపెట్టాలని కుట్రపన్నారని ఎంపీలతో తరువాయి 2లో..

### టీ-సహా 5 రాష్ట్రాల్లో
# ఎన్నికల నగారా

**- డిసెంబర్ 7న పోలింగ్, - 11న ఫలితాలు**



ఢిల్లీ: తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల నగారా మోగింది. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాంలతో పాటే తెలంగాణలోనూ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ ఓపీ రావత్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. తెలంగాణలో ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 7న మొత్తం 119 స్థానాలకు ఒకే విడతలో నిర్వహించనున్నట్టు వెల్లడించారు. డిసెంబర్ 11న ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. నవంబర్ 12న ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు చెప్పారు.

**ముఖ్యమైన తేదీలు..**

తెలంగాణలో నామినేషన్లకు తుది గడువు: నవంబర్ 19, నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబర్ 22, **నామినేషన్ల పరిశీలన**: నవంబర్ 28

పోలింగ్ తేదీ: డిసెంబర్ 7 తరువాయి 2లో..



విజయభాను

సంపాదకీయం

## భారత్ నిర్భీతితత్వం

రష్యా నుంచి ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా భారత్ తన స్వతంత్ర విధానాన్ని ఎవరూ ప్రభావితం చేయలేరని ఢంకా బజాయించి చెప్పినట్టయింది. మన దేశం సందర్శించిన రష్యా అధినేత వ్లాదిమిర్, ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యంత ప్రాధాన్యం గల ఒప్పందంపై సంతకాలు చేయడాన్ని ప్రపంచవ్యాప్తంగా దౌత్యవేత్తలు ఆసక్తిగా గమనించిన సందర్భమిది. ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి సోవియెట్ యూనియన్ నుంచి ఆ తర్వాత రష్యా నుంచి ఆయుధాలను సమకూర్చుకోవడం భారత్‌కు కొత్తేమీ కాదు. కానీ రష్యా నుంచి ఆయుధాలు కొనుగోలు చేస్తే, ఆంక్షలు విధిస్తామంటూ అమెరికా కొరకొరా చూస్తుండగానే, భారత్ నిర్భీతిగా ఈ ఒప్పందం కుదుర్చుకోవడమే విశేషం. అమెరికా శత్రువులను తిప్పికొట్టడానికి ఆంక్షలు విధించే చట్టం (కాట్‌సా) అనే కొత్త చట్టాన్ని అమెరికా తయారుచేసి పెట్టుకున్నది. ఈ చట్టం ప్రకారం ఇరాన్, ఉత్తరకొరియా, రష్యా దేశాల నుంచి ఎవరు భారీ లావాదేవీలు జరిపినా ఆంక్షలు విధిస్తామంటూ బెదిరిస్తున్నది. కానీ భారత్ అభివృద్ధికి రష్యా, ఇరాన్ దేశాలతో సంబంధాలు తప్పనిసరి. పశ్చిమాసియా, మధ్య ఆసియా దేశాలతో సంబంధాలకు పాకిస్థాన్ అడ్డంకిగా మారిన నేపథ్యంలో ఇరాన్ మార్గం భారత్‌కు అత్యవసరం. ఇంధన సరఫరాలో కూడా ఇరాన్ మైత్రి ఉపయోగకరం. మరోవైపు భారత్ శాస్త్ర, సాంకేతిక, రక్షణ రంగాల్లో నిలదొక్కుకోవడానికి కారణం రష్యానే. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో మనకు నమ్మదగిన మిత్ర దేశం రష్యానే. పశ్చిమ దేశాలు ఇవ్వడానికి నిరాకరించే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పదేపదే రష్యా అందిస్తూ వస్తున్నది. కాల పరీక్షకు నెగ్గిన మిత్రులను అమెరికా కోసం పణంగా పెట్టడానికి నిరాకరించి భారత్ రష్యా నుంచి ఎస్- 400 రక్షణ వ్యవస్థలను కొనుగోలుకు సిద్ధపడటం మన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని చాటుకోవడమే. అమెరికా బెదిరింపులను ఏ మాత్రం ఖాతరు చేయకుండా భారత్ ఎస్-400 రక్షణ వ్యవస్థల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకోవడానికి కార ణం అమెరికాను పనిగట్టుకొని అవమానించాలని కాదు. ఎస్- 400 అనేవి ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన రక్షణ వ్యవస్థలు. శత్రు దేశం బాంబు లు కురిపించే విమానాలు, క్షిపణులు మొదలైనవి అనేకం ఎత్తున దూసుకొస్తున్నప్పుడు వాటిని వెయ్యి కిలోమీటర్ల దూరంలోనే పసిగట్టి కొన్ని వందల కిలోమీటర్ల దూరంలోనే ధ్వంసం చేయడం ఈ ఎస్-400 విశిష్టత. ఇందులోని నాలుగురకాల వ్యవస్థలు నాలుగు అంచెలలో కాపలా ఉంటూ డజన్ల కొద్దీ క్షిపణులను ఆకాశంలోనే పటాకలు పేల్చినట్టు పేల్చగలవు. ఒక్కో వ్యవస్థ డజన్ల కొద్దీ క్షిపణులను ధ్వంసం చేయగలదు. చైనా కూడా ఇదే వ్యవస్థను రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నది. టర్కీ, ఖతర్‌లు కూడా ఇదే బాటలో ఉన్నాయి. పాకిస్థాన్ అణ్వాయుధాలను, క్షిపణులను తయారుచేసుకున్న నేపథ్యంలో మనకు ఎస్-400 పటిష్టమైన భద్రతను కల్పిస్తాయి. ఒక్క ఎస్-400 దిగుమతికే పరిమితం కాకుండా భారత్ అత్యాధునికమైన, అమెరికా యూరప్ దేశాలు దాచిపెట్టుకున్న ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రష్యా నుంచి పొందడానికి ప్రాధా న్యం ఇవ్వాలె. మన దేశానికి రష్యా తర్వాత అతిపెద్ద ఆయుధ సరఫరాదారు అమెరికానే. ఇటీవలి కాలంలోనే భారీ ఎత్తున అమెరికా నుంచి రక్షణ సామాగ్రి కొనుగోలుకు భారత్ ఒప్పందం కుదుర్చుకున్నది. అయినా భారత్‌పై వాణిజ్య ఆంక్షలు విధించడమే కాకుండా, ఇతర దేశాల దిగుమతులను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. మన దేశ భద్రతను పణంగా పెట్టి అమెరికాను మెప్పించడం ఏనాటికీ సాధ్యమయ్యే పనికాదు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో భారత్ అనుసరిస్తున్న అలీనవిధానం ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందింది. ఇటీవలి కాలంలో దౌత్య పరిభాషలో వ్యూహాత్మక స్వతంత్రత (స్ట్రాటజిక్ అటానమీ) అనే పదం ప్రాచుర్యం పొందుతున్నది. భారత్ కొన్నేండ్లుగా అమెరికాతో సన్నిహితంగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో రష్యా, ఇరాన్ తదితర మిత్రదేశాలను దూరం చేసుకుంటుందా? అమెరికా ఉపగ్రహంగా మారుతుందా? లేక వ్యూహాత్మక స్వతంత్రతను పాటించగలుగుతుందా? అనే ఆసక్తి అంతర్జాతీయ విశ్లేషకుల్లో వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో భారత్ ఏ దేశ ఒత్తిడులకు లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరించడం ప్రశంసనీయం. భారత్ అన్నిదేశాలతో సత్సంబంధాలను నెరుపుతున్నది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనాతో నిమిత్తం లేకుండా ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా దేశాలతో ఒక కూటమిగా ఏర్పడ్డది. కానీ ఈ కూటమి చైనాకు వ్యతిరేకం కాదని స్పష్టం చేసింది. మరోవైపు చైనా, రష్యా ప్రాబల్యం కలిగిన షాంఘై సహకార సంస్థలో చేరింది. ఫ్రాన్స్, జర్మనీ దేశాలతో సత్సంబంధాలను పెంచుకున్నది. చైనాతో కయ్యానికి దిగవలసిన సందర్భంలో ఎంతో సమతుల్యతతో వ్యవహరించి సంబంధాలను కాపాడుకున్నది.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా
# నగర యువకుల సాహసయాత్ర

**విశాఖ టు నేపాల్ 5500 కి.మీ బైక్‌ర్యాలీ .. నగర డిసిపి దామోదర్**



విశాఖపట్నం : నగరానికి చెందిన ఆరుగురు యువకులు అద్భుతమైన సాహస ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని, పర్యావరణాన్ని పరిరక్షించడమే తమ లక్ష్యమని ఈ యువకులు దృఢసంకల్పమైన నిర్ణయం తీసుకున్నారు. విశాఖ నుంచి ఆరుగురు యువకులు బైక్‌ర్యాలీ చేపట్టారు. 20 రోజుల పాటు వీరు భూటాన్ మీదుగా నేపాల్ చేరుకొని తదుపరి అక్కడ పలు ప్రాంతాలను సందర్శిస్తారు. సుమారు 5500 కిలోమీటర్లు పొడవునా ఈ బైక్ ర్యాలీ జరుగనుంది. మార్గమధ్యంలో 1000 సీడ్‌బాక్స్‌ను వెదజల్లనున్నారు. ఈ నేపథ్యంలోని ఈ ర్యాలీని శనివారం ఉదయం పార్క్ హోటల్ వద్ద నగర డిసిపి దామోదర్, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిసిపి దామోదర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం నగరానికి చెందిన యువకులు ఇటువంటి సాహస యాత్ర చేపట్టడం అభినందనీయ మన్నారు. పర్యావరణ పరిక్షణకు ప్రతీఒక్కరూ పాటుపడాలన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఒకవైపు పర్యావరణాన్ని కాపాడుకుంటూ, మరోవైపు ప్లాస్టిక్‌ను నిషేధించాలని, ఇంకోవైపు దారిపొడవునా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రశంస నీయమన్నారు.

ఇటువంటి కార్యక్రమాలు వల్ల యువతలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ చేపట్టిన ఎల్.డి. సుధాకర్ బాబు, సంజయ్ పట్నాయక్, యం. వరుణ్‌కుమార్, తురదా మనోజ్, శివానంద, శశాంక్‌లను ఎసిసి దామోదర్, గంట్ల శ్రీనుబాబు తదితరులంతా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని టూ వీల్ సోల్స్ సంస్థ చేపట్టింది. కార్యక్రమంలో వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు, సీనియర్ పాత్రికేయులు, శశాంక్, మణిశర్మ పాల్గొన్నారు. సాహసయాత్ర బృందానికి నగరానికి చెందిన నగరావాసులు వారి కుటుంబ సభ్యులు వీడ్కోలు పలికారు.

## మిస్ ఇండియా వరల్డ్ 2018
## ద్వితీయ రన్నర్ గా సాయి వెంకట పల్లవి ..



కంచరపాలెం : స్థానిక జీవీఎంసీ 41 వార్డ్ ప్రాంతమునకు చెందిన మామిడి సాయి వెంకట పల్లవి మిస్ ఇండియా వరల్డ్ 2018 ద్వితీయ రన్నర్ గా ఎంపికయ్యారు . ఇటీవల ఢిల్లీలో జరిగిన డాజల్ సంస్థ నిర్వహించిన ప్రపంచస్థాయి అందాల పోటీల్లో పల్లవి ద్వితీయ రన్నర్ గా ఎంపికయి విశాఖ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటింప చేశారు .అదే విధంగా అదే వేదికపై జరిగిన పోటీల్లో మిస్ ఆంధ్రప్రదేశ్ కు గాను మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు .ఈ నేపద్యములో డాజల్ సంస్థ బ్రాండ్ అంబాసిడర్గా పల్లవి ఎంపికయ్యారు .ఈ సందర్భంగా పల్లవి మాట్లాడుతూ భవిష్యత్తులో మిస్ యూనివర్స్ గా ఎంపికయ్యేందుకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు .మిస్ ఇండియా వరల్డ్ 2018 ద్వితీయ రన్నర్ గా రావడం నాకు చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు .ఈ మేరకు నా తల్లిదండ్రుల నా మిత్రులు ప్రోద్భలం వల్లే నేను విజయం సాధించానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు .ఈ సందర్భంగా పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు .

## మున్సిపల్ కార్మికుల అరెస్టుకు సిఐటియు ఖండన

విశాఖపట్నం: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మున్సిపల్ జెఎసి పిలుపు మేరకు గత రెండు రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె శాంతియుతంగా సమ్మె చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం విశాఖ నగరంలో జివిఎంసి అధికారులు పోలీసుల సహాయంతో బయటి కార్మికులను తెచ్చి పనులు చేయించటానికి ప్రయత్నించగా కార్మికులు అడ్డుకున్నారు. అడ్డుకున్న వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

279 జీవో రద్దు చెయ్యాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు/అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని, వివక్షత చూపకుండా ఇతర కార్పొరేషన్ల వలే జివిఎంసి పర్మినెంట్ ఉద్యోగులకు 010 పద్దు క్రింద జీతాలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చెయ్యాలని, స్వీపర్సు కాలనీలు నిర్మించాలని తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సమ్మెను దెబ్బతీయటం, నిర్భందానికి పాల్పడటం అన్యాయం. కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు నగర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## 14న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాక

రాజాం: మండలంలోని శ్యాంపురం సమీపంలో నిర్మాణంలో ఉన్న గాయత్రి శ్రీనివాస అగ్రహారం సందర్శించేందుకు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య ఈ నెల 14న రాజాం రానున్నట్లు బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా సమన్వయకర్త శర్మ, సొసైటీ డైరెక్టర్ తిరుమలేశ్వరరావు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మండలంలో బ్రాహ్మణ కార్పొరేషన్ సదస్సు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రి కిమిడి కళా వెంకటరావు, తెలుగుదేశం రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోండ్రు మురళీ మోహన్, ఇతర ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కవి సమయం

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరి చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

| మాసం : భాద్రపద; తిథి: త్రయోదశి మ.12.48; పుబ్బ మ.3.09; రా.వ.9.59ల 11.30. | ఆదివారం 07-10-2018 |
|---|---|

**మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

**వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

**మిథునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టలు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్ధవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

**సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

**కన్య** :కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

**తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

**ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు.

**మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బంది లంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

**మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుంబీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

# స్వామి కన్నా నామమే మిన్న

## సంకీర్తన



అయోధ్యా నగరంలో శ్రీరామచంద్ర భగవానుడు రాజ దర్బారులో విరాజిల్లుతున్నాడు. దేవర్షి నారదుడు, విశ్వా మిత్రుడు, వశిష్ఠాది మహర్షులెందరో ఉన్న ఆ సభలో ఒక ధార్మిక విషయం మీద చర్చ కొనసాగుతోంది. ఉన్నట్టుండి నారద మహర్షిభగవంతుడు గొప్పవాడా? భగవన్నామం గొప్పదా? అన్న సమస్యను లేవనెత్తాడు. దానిపై అక్కడ వాగ్వివాదం చెలరేగింది. కాలం గడుస్తున్నదే గాని ఋషి గణం ఒక నిర్ణయానికి రాలేకపోయారు. అదే సమయంలో హనుమంతుడు ఆ సభలోకి అడుగుపెట్టాడు. అతన్ని చూడగానే దేవర్షి మదిలో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే ఆయన వాయు పుత్రుని వద్దకెళ్ళి, మహావీరా! ఇప్పుడు నీవు శ్రీరామునితోబాటు ఋషి వర్యులందరికీ నమస్కరించు. ఒక్క విశ్వామిత్రునికి మాత్రం నమస్కరించవద్దు. కారణం తర్వాత చెబుతాను అన్నాడు. నారదుని మాట కాదనలేక ఆయన చెప్పినట్టు చేశాడు హనుమ. విశ్వామిత్ర మహర్షి మనస్సు చివుక్కుమంది. అది కనిపెట్టిన నారదుడు ఒక్క అంగలో విశ్వామిత్రుని చెంత చేరి, మహర్షీ! హనుమంతునికి ఎంత గర్వమో చూశారా? నిండు సభలో మీకు తప్ప అందరికీ నమస్కరించాడు. మీరు తక్షణం అతడిని శిక్షింపజేయాలి! అన్నాడు.

దాంతో విశ్వామిత్రుడు అగ్నిహోత్రుడయ్యాడు.

ఆయన శ్రీరాముని సమీపించి, రాజా! నీకళ్ళెదుటే ఆంజనేయుడు నన్ను ఘోరంగా అవమానించాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించే లోగా నీ చేతులతో అతనికి మరణదండన విధించాలి! అని ఆజ్ఞాపించాడు. శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యాడు... అనన్య భక్తుడైన మారుతికి మరణదండన విధించడమా?... ఇది తనకు సాధ్యమయ్యే పనేనా... ఏమిటీ సంకట పరిస్థితి?... చాలాసేపు మథనపడి చివరకు గురువాజ్ఞ పాటించక తప్పదని నిర్ణయించుకున్నాడాయన. ఈ విషయం కొద్దిసేపట్లోనే నగరమంతా వ్యాపించింది. హనుమంతునికి మహాదుఃఖం కలిగింది. నారదుని చూస్తూ దేవర్షీ! మీరు చెప్పినట్టు చేసినందుకు ఇదా ఫలితం? భగవానుడు రేపు నన్ను వధిస్తాడు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? అన్నాడు రుద్ధమైన కంఠంతో. అప్పుడు నారదుడు హనుమంతా! భయపడకు.

రేపు బ్రహ్మ ముహూర్తంలో సరయూ నదిలో స్నానంచేసి, చేతులు జోడించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అని జపించు. విశ్వాస పూర్వకంగా చెబుతున్నాను. నీకెటువంటి ప్రమాదం జరగదు! అని అభయమిచ్చాడు. మరునాడు సూర్యోదయానికి పూర్వమే హనుమంతుడు సరయూ నదీ తీరానికి వచ్చాడు. స్నానమాచరించి నారద మహర్షి చెప్పిన విధంగా రామనామాన్ని జపించసాగాడు. జరగబోయే సంఘటన తిలకించడానికి మహర్షులతోబాటు అశేష జనం అక్కడికి వచ్చారు. శ్రీరాముడు హనుమంతునికి కొంత దూరంలో నిలబడి, కరుణార్ద్ర దృష్టితో చూస్తూ, అనిచ్ఛాపూర్వకంగానే అతడిపై బాణాలను వర్షింప సాగాడు. అలా సూర్యాస్తమయం వరకూ శ్రీరాముడు బాణాలు వర్షింపజేస్తున్నా ఏ ఒక్కటీ శ్రీ రామనామం జపిస్తున్న మారుతిని బాధించలేకపోయింది. కుంభకర్ణాది మహారాక్షసులను వధించడంలో ఉపయోగించిన భయంకరాస్త్రాలు కూడా నిరుపయోగమయ్యాయి. ఇలా కాదని శ్రీరామ భగవానుడు బ్రహ్మాస్త్రాన్ని ఎత్తాడు. హనుమ చిరునవ్వుతో శ్రీరాముని చూస్తూ ఆత్మసమర్పణ చేసి, పూర్ణ్ణాభావంతో ఆయన నామాన్ని జపిస్తూ స్థిరచిత్తంతో నిలబడిపోయాడు. పరిస్థితి గమనించిన నారదుడు విశ్వామిత్రుని చూస్తూ, మహర్షీ! ఇక మీరు మారుతిపై కోపాన్ని ఉపసంహరించుకొని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని నివారించండి. ఇప్పటికే శ్రీరాముడు అలసిపోయి ఉన్నాడు. ఇక్కడున్న అశేష జనవాహినితోపాటు మీరుకూడా శ్రీరామనామ మహిమను ప్రత్యక్షంగా చూశారు కదా! అన్నాడు చిరుదరహాసంతో. భగవంతుని కంటే భగవన్నామమే మిన్న అయినదని విశ్వామిత్రునితోపాటు అక్కడున్న యామన్మందికీ అర్థమైంది.

అది నిరూపించడానికే నారదుడీ గొడవను సృష్టించాడని తేటతెల్లమైంది... విశ్వామిత్రుడు శ్రీరాముని చేత బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని విరమింపజేశాడు. ఆనందంతో వచ్చి వాయుపుత్రుడు తన ప్రభువు చరణకమలాలపై వ్రాలిపోయాడు. పిమ్మట విశ్వామిత్రునికి ప్రణమిల్లాడు. ప్రసన్న వదనంతో విశ్వామిత్ర మహర్షి హనుమను ఆశీర్వదించి- సంపూర్ణ శ్రద్ధాభక్తులతో శ్రీరామనామాన్ని జపించేవారికి సర్వపాపాలు హరించబడతాయనీ, సకల శుభాలు కలుగుతాయని ప్రవచిం చాడు. అందుకే అడుగడుగునా ఈ కలియుగంలో పాపారాశులే కనబడుతున్నా సరే శ్రీరామ నామాన్ని జపిస్తే చాలు ఆ పాపరాశులు మనలను అంటవు. నిరంతరమూ రామనామంతో మనసు, తనువు పులకించేలా జపం చేయగలగాలి. ప్రహ్లాదుడు చెప్పినట్టుగా తింటున్నా, తాగుతున్నా, నిద్రిస్తున్నా, నడుస్తున్నా సరే ఎపుడైనా భగవంతుని నామాన్ని మాత్రం వదలరాదు.

రోజుకి రూ. 25 Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# తాపిమేస్త్రి మృతి



భీమునిపట్నం : తగరపువలస పెట్రోల్ బంకు వద్ద తగరపువలస కు చెందిన తాపిమేస్త్రి కొమనాపల్లి. చంద్రరావు (32) మృతి చెందాడు. ఇతని కి బార్య దేవి కుమారుడు చరణ్, కుమార్తె ఇందు ఉన్నారు. మృతికి గల కారణం ఇంకా తెలియాలని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుధ్య కార్మికుల సమ్మె కారణంగా ప్రజలు సహకరించాలి

**- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి**

విశాఖపట్నం : జివియంసి పరిధిలో గురువారం నుండి పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నందున ప్రజలు చెత్తను ఎక్కడికక్కడ పారవేయకుండా డంపర్‌బిన్లు లో వేయాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఒక ప్రకటనలో కోరారు. చెత్తను ఇంటిలోనే ఉంచుకొని కార్మికులకు అందజేయాలని పేర్కొన్నారు. తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నప్పటికి పెద్ద ఎత్తున కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్యానికి అవరోధం కలుగుతున్నందున ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకర వాతావరణం ద్వారా వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. శనివారం పర్మినెంట్ కార్మికులతో బాటు 371 మంది కార్మికులను రోజువారి క్రింద సేవలను వినియోగించుకోన్నట్లు పేర్కొన్నారు. అదివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ఎయిర్‌పోర్టు నుంచి గీతం కళాశాల వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలు ప్రస్తుత సమ్మె కాలంలో వీధులలో ఎక్కడికక్కడ చెత్తా చెదారాలను వేయరాదని, డంపర్‌బిన్లలలో వేయడం ద్వారా పరిశుభ్రతకు దోహదపడాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పెళ్లి కానుక లబ్ధికి 31వరకు నమోదు చేసుకోవచ్చు

నాతవరం : చంద్రన్న పెళ్లి కానుక పథకంలో లబ్ధి పొందేందుకు ప్రభుత్వం మరొక అవకాశం ఇచ్చిందని వెలుగు ఏపిఎం పి.మంగ తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ 20 నుంచి సెప్టెంబర్ 30లోపు వివాహాలు వెలుగు కార్యాలయంలో నమోదు కాకపోతే వధూవరులు ఇద్దరు కార్యాలయానికి వచ్చి వివాహ కానుక కోసం ఆన్‌లైన్‌లో నమోదు కావచ్చన్నారు. ఈ అవకాశం ఈ నెల 31 వరకూ మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందులో నమోదు కోసం భవన నిర్మాణ కార్మికులు, బిసి, ఎస్సీ, మైనార్టీ గిరిజనులు, కులాంతర వివాహాలు చేసుకున్న వారు విభిన్న ప్రతిభావంతులు పెళ్లి కానుక పొందేందుకు అర్హులేనని తెలిపారు.

# పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలి



ఏఎల్‌పురం గ్రామసభలో మాట్లాడుతున్న అంబేద్కర్

గొలుగొండ : మండలంలో ఏఎల్‌పురం పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలని పంచాయతీ ప్రత్యేకాధికారి అయిన గొలుగొండ తహశీల్దార్ పి.అంబేద్కర్ అన్నారు. శనివారం ఏఎల్‌పురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. పంచాయతీలో ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై అందరూ చర్చించి గ్రామ సభ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతిభ పురస్కారానికి ఆరుగురు విద్యార్థుల ఎంపిక

కొయ్యూరు : 2017 - 2018 సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ పురస్కారాలకు ఎంపికయ్యారు.

కొయ్యూరు హైస్కూల్‌కు చెందిన కె.ఇమ్మానుయేల్‌కు 9 పాయింట్లు, పెండెం పవన్‌సాయి ప్రసాద్‌కు 8.8 పాయింట్లు, సావా శిరీషకు 88.8 పాయింట్లు, బాలారం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి వంకల భాస్కర్‌కు 9.5 పాయింట్లు, వైఎన్‌పాకలు ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు రుత్తల సుప్రజ సుమకు 9.5 పాయింట్లు, దూసరి ఉమాశ్రీకి పది పాయింట్లు వస్తాయి.

# డ్రైవింగ్ లైసెన్సు లేని ప్రయాణం అత్యంత ప్రమాదకరం

**- ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు అనూహ్య స్పందన**
**- వేలాదిగా తరలివచ్చిన యువతీ, యువకులు**



విశాఖపట్నం : డ్రైవింగ్ లైసెన్సు లేని ప్రయాణం అత్యంత ప్రమాదకరమని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ యువతను హెచ్చరించారు. ప్రమాద రహిత ప్రయాణం మనందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం, 26వవార్డు, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా వున్న సైలాడ కల్యాణ మండపంలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహించారు.

వేలాదిగా యువతీ, యువకులు తరలివాచ్చరు. 7,8వ తేదీల్లో కూడా మేళా జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బుచ్చా రామరెడ్డి, బుచ్చా శ్రీను, బంగారి రవిశంకర్, ఎఫ్.రెహమాన్, నాసిఫ్, నున్న నాగేంద్ర, తిత్తి సాయిబలరాం, కాసారాపు వాసు, దాసన సత్య నారాయణ, బాపూ ఆనంద్, రామానంద్, అప్పారావు, గుంపిన అప్పలరాజు, చింతకాయల వాసు, హనీఫ్, మైలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పంచగ్రామల భూసమస్య పరిష్కారం కోరుతూ సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు



సింహాచలం : 72 వార్డు సింహాచలం మెయిన్ రోడ్డు లో పంచగ్రామల భూసమస్యపై పరిష్కారం కోరుతూ సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు అక్టోబరు 6 నుండి 14 వ తేదీ వరకు తొమ్మిదిరోజుల పాటు ఈ దీక్షలు చేయనున్నట్టు సభ్యులు తెలియపరిచారు 2010 లో ఆర్ డి ఓ గారు మరియు 2014 లో ముగ్గురు అధికారుల కమీటీ సూచించిన విదంగా సమస్య పరిష్కరిం చాలని రైతులు ఇల్లు కాళీస్థల యజమానులు ను హక్కుదారులుగా గుర్తించి క్రయ విక్రయాలకు అనుమతి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సంక్షేమసంఘం కార్యదర్శి టి వి కృష్ణంరాజు ,బి .రమణి ,వై కె నాయుడు ,పి వి ఎస్ ఎల్ యెన్ శాస్త్రి ,ఎస్ సత్యనారాయణ ,కె ఆర్ కె ప్రసాద్ ,కె వి రమణయ్య ,ప్రసాద్ జనసేన నాయకులు విజయరామరాజు ,హర్ష ,సిటు నాయకులు బి వెంకటరావు ,ఎం వి ప్రసాద్ ,జి అప్పలరాజు ఇతరనాయకులు రైతులు స్థల యజమానులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నగర కార్యదర్శిగా పైడిమర్రి మురళి



కంచరపాలెం : స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ ప్రాంతమునకు చెందిన పైడిమర్రి మురళీ భారతీయ జనతా పార్టీ నగర కార్యదర్శిగా నియమించారు.

ఈ మేరకు పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు చేతుల మీదుగా నగర పార్టీ కార్యాల యాములో ఆయన చేతులు మీదుగా ఉత్తర్వులను మురళీకి అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపికైన నగర కార్యదర్శి మాట్లా డుతూ పార్టీ బలోపేతానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పార్టీ పటిష్టతకు బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నగర్ నగర అధ్యక్షుడు నాగేంద్ర మరియు బిజెపి కార్యవర్గ సభ్యులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రానున్నది రాజన్న రాజ్యం

**ప్రజలు సంతోషాలతో ఉంటారు : అన్నంరెడ్డి అధీప్‌రాజ్**



సబ్బవరం: రానున్నది రాజన్నరాజ్యము ప్రజలు సుఖ సంతోషాలతో వుంటారని పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని నల్లరేగుల పాలెంలో అన్నంరెడ్డి అధీప్‌రాజ్ నేతృత్వంలో గ్రామంలో జగన్ రావాలి కావాలి అనే నినాదంతో గ్రామం అంతా శనివారం రాత్రి కాలినడకన కలియ తిరిగి వైసీపీ కార్యకర్తలంతా నినాదాలు చేశారు. అనంతరం నల్లరేగులపాలెం కూడలిలో బహిరంగ సభ జరిగింది. అ సభలో అన్నంరెడ్డి అధీప్‌రాజ్ మాట్లాడుతూ రానున్నది రాజన్న రాజ్యమని, ప్రజలు సుఖ సంతోషాలతో వుంటారని పేర్కొన్నారు. నవరత్న పథకాలను వివరించారు. వాటి ద్వారా ప్రజలంతా లబ్ధిపొందుతారన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ పార్టీ ఎన్నో వాగ్ధానాలు చేసిం దని, వాటిలో ఏ ఒక్క హామీ నెరవేర్చ లేకపోయారని విమర్శించారు. టీడీపీ జన్మ భూమి కమిటీ ఏర్పరిచి వాటిద్వారా దోపిడీ చేస్తుందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ భృతి నాలుగున్నర సంవత్సరాలు ఇవ్వలేదని ఇది ఒక ఎన్నికల భృతి అని అన్నారు. ఇసుక, మట్టి తవ్వకాలలో టీడీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకు పోయిందని అన్నారు. ప్రజలంతా జగన్నను ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేస్తామని ప్రజలను నమ్మించి చంద్రబాబు మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పార్టీ కార్యకర్తలకు పథకాలను ఇస్తుందని, ఇతర పార్టీలకు పథకాలు అమలులో జాప్యం చేస్తుందని ఆరోపించారు. అదే మా జగనన్న ముఖ్యమంత్రి అయితే పార్టీలకు అతీతంగా పథకాలు అమలుచేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము, మండల పార్టీ అధ్యక్షులు తుంపాల అప్పారావు, వనం అచ్చిం నాయుడు, కొటాన వెంకటరమణ, కె.రాజు, వి.అప్పలరాజు, సబ్బవరపు సత్యన్నారాయణ (బుజ్జి), సబ్బవరపు సత్యన్నారాయణ, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరునవ్వుతో ఒత్తిడి దూరం

యలమంచిలి రూరల్ : బాధలు, ఒత్తిడి జయించేందుకు చిరునవ్వు దివ్య ఔషధమని మర్రిబంద ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూరపాటి వినోద్‌కుమార్ అన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నువ్వు ప్రాముఖ్యాతను వివరించారు. నేటి ఆధునిక యుగంలో ఉరుకులు పరుగులపై జీవనాన్ని సాగిస్తుండటంతో నవ్వుకు చోటు లేకుండా పోతోందని, అందుకే లాఫింగ్ క్లబ్ లు ఏర్పాటు అవుతున్నాయన్నారు. మనసారా నవ్వుతూ జీవనాన్ని కొనసాగిస్తే ఒత్తిడులను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ పాత్రుడు, సభ్యుడు జయ, నూకరత్నం, మంగ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## 20వ వార్డులో జగన్ రావాలి జగన్ కావాలి

నర్సీపట్నం : 20వ వార్డుల్లో మూడో రోజు జగన్ రావాలి జగన్ కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ గడపగడపకు వెళ్లి వైయస్.జగన్ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ



అచ్యుతాపురం: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను జిల్లా డిఎం & హెచ్‌ఓ ఎస్.తిరుపతిరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.

## ప్రపంచస్థాయి శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక ప్రదర్శనకు బాలయోగి గురుకులం విద్యార్థి ఎంపిక

**స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా ఆత్మీయ అభినందన సభ**



సబ్బవరం : ప్రపంచస్థాయి బుల్లి శాస్త్రవేత్తల నమూనా ప్రదర్శనకు 9వతరగతి చదువుతున్న విద్యార్థి కొర్రా కుమార్ రామేజ్ ఎంపిక అయ్యి స్వదేశానికి విజయవంతంగా ప్రశంసా పత్రంతో తిరిగి విచ్చేసిన సందర్భంగా శనివారం సబ్బవరం బాలయోగి గురుకులం (బాలుర) పాఠశాలలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ ఆత్మీయ అభినందన సభకు ముఖ్య అతిధిగా జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్‌డివి చంద్రశేఖర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శన అమెరికాలో న్యూయార్క్‌లో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2వతేదీ వరకు జరిగిన ప్రపంచ స్థాయి శాస్త్ర, సాంకేతిక వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని విజయవంతంగా స్వదేశానికి విచ్చేసిన కె.కుమార్ రామేద్‌ను వారి తల్లిదండ్రులు అభినందించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రం నుంచి 8మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో సబ్బవరం గురుకుల విద్యార్థి ఒకరుగా ఎంపిక అవ్వడం మా పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ సదస్సుకు గురుకులం విద్యాలయాల సంస్థ కార్యదర్శి కల్నల్ వి.రాములు, సాంఘీక సంక్షేమశాఖ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు, విద్యార్థులను, వారి సహాయులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.సురేష్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఈసందర్భంగా విద్యార్థిని అభినందించారు.

## 11న విశ్వహిందూ సమ్మేళనం

కొయ్యూరు : ఈ నెల 11న కొయ్యూరు మండలం తోటలూరు గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమరసతా సేవా పౌండేషన్ సహకారంతో విశ్వహిందూ సమ్మేళనం కార్యక్రమం జరుగుతుంని మండల విశ్వహిందూ పరిషత్ ధర్మప్రసారక్ ఈరే మల్లిబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్షేత్ర ధర్మ ప్రసారక్ జి.సత్యం, ప్రాంత ధర్మ ప్రసారక్ జగదీశ్వరరావు, ప్రాంత కార్యదర్శి సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ, పరమహంస హాజరవుతారన్నారు. కనుక హిందూ బంధువులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరు అవ్వాలని తెలియజేస్తున్నారు.

**WANTED**
- Personal Assistant
- Cashier
- Photo grapher
- Cum Designer
- Office Assistant
- Marketing Executives

**93942 93547**

**వంద సమస్యలు - ఒకే పరిష్కారం**
శ్రీ లలితా నవరాత్రులలో జరుగు చండీ, నవదుర్గ, పంచశక్తి, దశమహావిద్య, లలితా, అష్టకాళీ, దుర్గ, భైరవి, వనదుర్గ, షణ్ముఖశక్తి పూజలు, అభిషేకం, జపం, హోమంలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోండి.
శ్రీ రుద్రా జ్యోతిషాలయం
98481 84660
0891-2764660

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**

**IN THE HON'BLE COURT OF THE III ADDL.CHIEF METROPOLITAN MAGISTRATE AT GAJUWAKA**
**C.C.361/2015**

**Between:**
**M/s. Shriram City Union Finance ...Complainant**
**And**
**M/s.M.V.L.Earth Movers,**
**Rep. by its Proprietor Mulukutla Vijaya Lakshmi ...Accused**

**NOTICE**

**To,**
**The Accused:**
**M/s. M.V.L. Earth Movers,**
**Rep. by its Proprietor Mulukutla Vijaya Lakshmi,**
**D/o.Sriramamurthy, Hindu, aged about 48 years,**
**D.No.26-54-8, Prasanthi Nagar,**
**Kanithi Road, Gajuwaka,**
**Visakhapatnam.**

Please take notice that the above named Complainant filed the above C.C against you Under Section 138 of NI Act., and the matter stands posted **16-10-2018** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate **16-10-2018 at 10.30 AM** in the above Hon'ble Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**K.SATYANARAYANA MURTHY**
**Advocate**
**GAJUWAKA**
**Visakhapatnam.**
**Cell : 9848444288**

**IN THE HONOURABLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.No.172 OF 2018**

**Between**
**Rudraraju Vijaya Raju ...Plaintiff**
**And**
**Maddi Lakshmi and another ...Defendants**
**To**
**D-2 : Bora Appala Raju**
**S/o.late Gurumurthy,**
**D.No.21-14,**
**Viman Nagar,**
**Patha gopalapatnam,**
**Visakhapatnam.**

Please take notice that the above referred O.S.No.172/2018 was filed by Rudraraju Vijayaraju against you and one Maddi Lakshmi for declaration and for other reliefs; and the same stands posted to **22-10-2018** for your appearance.
Therefore you are hereby informed that you should appear before the Honourable VI Addl. District Court, Visakhapatnam on **22-10-2018,** either in person or through counsel and in case of you failure to appear before the Honourable Court at **10.30 am** on that date, the matter will be decided in your absence by the Honourable Court.

**(BY ORDER OF THE COURT)**

**G.RAMA CHANDRA RAJU**
**Advocate,**
**D.No.13-2-11,**
**Maharanipeta,**
**Visakhapatnam-2.**

### ఆంకాలజీ బ్లాక్ నిర్మాణానికి

# సీఎస్ఆర్ నిధులు విడుదల చేయాలి

**వివిధ మరమ్మతులకు నిధుల ఆమోదం .. 10న కెజిహెచ్‌లో బ్లడ్ బ్యాంక్ ప్రారంభోత్సవం**

**విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



విశాఖపట్నం : కెజిహెచ్‌లో ఆంకాలజీ మరియు సర్జికల్ బ్లాక్ నిర్మాణానికి అవసరమైన సిఎస్ఆర్ నిధులను ప్రభుత్వ రంగ సంస్థలు వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. శనివారం కలక్టర్ బంగ్లాలో కలెక్టర్ అధ్యక్షతన కెజిహెచ్ అభివృద్ధి సొసైటీ సమావేశం జరిగింది. కెజిహెచ్ వైద్యాధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తొలుత కెజిహెచ్‌లో నిర్మాణంలో ఉన్న ఆంకాలజీ మరియు

సర్జికల్ బ్లాక్ నిర్మాణ సర్జికల్ బ్లాక్ నిర్మాణ పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు రూ. 54 కోట్ల అంచనా వ్యయంతో ఈ బ్లాక్ నిర్మాణ పనులను చేపట్టగా, ఇప్పటి వరకు రూ. 18 కోట్లు సీఎస్ఆర్ నిధులు మాత్రమే అందాయన్నారు. ఓఎన్జీసీ, బిహెచ్ఇఎల్, గెయిల్, ఎన్పిసిఐఎల్, ఎన్‌టిపిసి, హెచ్‌పిసిఎల్ మరియు ఆర్ఐఎన్ఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు గతంలో ఆమోదం తెలిపిన విధంగా మిగిలిన నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. సంస్థల వారీగా విడుదల చేయాల్సిన సీఎస్ఆర్ నిధుల వివరాలను తెలియజేస్తూ ఆయా సంస్థలకు వెంటనే ప్రతిపాదనలు పంపాలని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ. అర్జున్‌ను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సంస్థల బోర్డుల్లో ఈ ప్రతిపాదనలు ఉంచి, వెంటనే మిగిలిన సీఎస్ఆర్ నిధులను కూడా విడుదల అయ్యే విధంగా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కలెక్టర్ కోరారు.

కెజిహెచ్ అభివృద్ధి పనులపై చర్చిస్తూ గత రెండు మాసాల్లో చేసిన ఖర్చులు రూ. 72.90 లక్షలకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. డాక్టర్స్ క్యాంటీన్ నుండి ఇఎండి బ్లాక్ వరకూ రూ. 9.80 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మరియు రూ. 1.12 లక్షలతో కార్డియాలజీ బ్లాక్‌లో లిఫ్టు మరామ్మతు పనులకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. కెజిహెచ్‌లో బ్లడ్ బ్యాంక్ నిర్మాణ పనులు పూర్తయినందున ఈ నెల 10వ తేదీన దాని ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని కెజిహెచ్ సూపరింటెండెంట్ అర్జున్‌ను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, సిఎస్ఆర్ ఎంఓ డాక్టర్ శాస్త్రి, ఎపిఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ తదితరులతో పాటు ఓఎన్జీసీ, బిహెచ్ఇఎల్, గెయిల్, ఎన్పిసిఐఎల్, ఎన్‌టిపిసి, హెచ్‌పిసిఎల్ మరియు ఆర్ఐఎన్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలి

## ఎమ్మెల్యే పంచకర్ల



అచ్యుతాపురం: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని విశాఖ జిల్లా రూరల్ టిడిపి అధ్యక్షులు యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శనివారం ఆయన మండల కార్యాల యం ముందున్న గ్రౌండ్‌లో సిఎం కప్ పోటీలలో భాగంగా జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలలో జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుండి పలు జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, జడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనువాసరావు, ఎంపి డివో బలరాముడు, వైఎస్ ఎంపిపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, మండ టిడిపి అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు, టిడిపి నాయుకులు మెరుగు బాపునాయుడు, ప్రశాంతి పాలిటెక్నిక్ చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్, కుంద్రపు వెంకునాయుడు, కూనిశెట్టి రమణ, పేలా తులసీరామ్, వాసుపల్లి అప్పారావు, లాలం నాగేశ్వరరావు, గూడేల కనకారావు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలే దేశానికి నిజమైన సంపద



ఆంధ్రా యూనివర్శిటీ: దేశానికి ప్రజలే నిజమైన సంపదగా నిలుస్తారని ఉన్నత విద్యామండలి పూర్వ అద్యక్షుడు, సొసైటీ ఫర్ ఇంటిగ్రల్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ అద్యక్షుడు ఆచార్య కె.సి రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ అర్ధశాస్త్ర విభాగంలో నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు' సోషల్ ఎకానమీ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ అండ్ ఈజ్ ఆఫ్ లివింగ్ ఇన్ ఇండియా'లో ఆయన కీలకోపన్యాసం చేశారు.

అభివృద్ధి ఫలాలు అందరికీ అండం లేదన్నారు. యుఎన్‌డిపి మానవాభివృద్ధి సూచికలో మన స్థానాన్ని మెరుగుపరచుకోవడం ఎంతో అవసరమన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ నేడు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తోందని, పలు అభివృద్ధి చెందిన దేశాలలో పోటీపడుతోందన్నారు. విభాగాధిపతి, సదస్సు కన్వీనర్ ఆచార్య డి.పుల్లారావు మాట్లాడుతూ సదస్సుకు 200పైగా పరిశోధన పత్రాలు రావడం జరిగిందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు మాట్లాడుతూ ప్రజలకు ఆనందదాయకమైన, సౌకర్యవంతమైన జీవనాన్ని అందించడం ఎంతో అవసరమన్నారు. మానవాభివృద్ధి సూచిలో మెరుగైన స్థానాన్ని పొందడం ఎంతో అవసరమన్నారు. కుల, లింగ వివక్షతలు నేటికీ దర్శనిమస్తున్నాయన్నారు. సమాజంలో పేద, ధనిక మధ్య వ్యత్యాసం పెరుగతూవస్తోదన్నారు. వీటికి మేధావులు తగిన పరిష్కారాలను చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఐఆర్‌టిఎస్‌అధికారి ఏ.భరత్ భూషన్ మాట్లాడుతూ జీవితానికి అవసరమైన ఆత్మస్థైర్యాన్ని వర్సిటీ అందించిందన్నారు.

ఇనిస్టిట్యూట్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ జస్టిస్ అద్యక్షులు ఆచార్య కె.ఎస్ చలం మాట్లాడుతూ సామాజిక శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. దేశాలు ఐక్యమవుతూ, ప్రజలు విభజింపడుతున్నారన్నారు. వర్సిటీ పాలక మండలి సభ్యులు, అర్ధశాస్త్ర ఆచార్యులు ఎం.ప్రసాద రావు ప్రసంగిచారు.

ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను వీసీ నాగేశ్వర రావు విడుదల చేశారు. ఆచార్య కె.ఎస్ చలం రచించిన పుస్తకాన్ని ఆచార్య కె.సి రెడ్డి విడుదల చేశారు.

కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ప్రతినిధులు, విద్యార్థులు, పరిశోధకులు, పూర్వ ఆచార్యులు, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# 28వ వార్డులో మూర్తికి ఘన నివాళి



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ 28వ వార్డు పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరు డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో మూర్తి సంతాపసభ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూర్తి పార్టీలో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు అనేక సేవలు అందించారన్నారు. ఆయన అమెరికా పర్యటనలో రొడ్డు ప్రమాదంలో చనిపోవడం జీర్ణించుకోలేక పోతున్నాం, ఆయనకు 28వ వార్డుతో అవినాభావ సంబంధం ఉందన్నారు.

ఈ వార్డులో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. మా ఆత్మీయబంధువు, మార్గదర్శి మాకు అన్ని విషయాల్లో సహకరించే వ్యక్తిఅన్నారు.

ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎం.వి.వి.ఎస్. మూర్తి మహిళా సంక్షేమ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి విల్లూరి తిరుమలదేవి, జి. గైరమ్మ, సనపల లక్ష్మీ, ఎస్. మాధవి, జి.సత్య, బి. సబిత, ఫాతిమ మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీచర్ల నియోజకవర్గ ఎలక్టోరల్ రోల్స్ నమోదు ప్రక్రియపై సమావేశం



విశాఖపట్నం: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించి ఉపాధ్యాయుల నియోజకవర్గ ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు మరియు ఉపాధ్యాయ పార్టీల ప్రతినిధులు సహకరించాల్సిందిగా మూడు జిల్లాల ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలం సమావేశమందిరంలో పొలిటికల్ పార్టీలు మరియు ఉపాధ్యాయ అసోసియేషన్ ప్రతినిధులతో టీచర్ల నియోజకవర్గ ఎలక్టోరల్ రోల్స్ నమోదు ప్రక్రియ పై సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం మార్చినాటికి ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి సభ్యుల పదవి ముగియనున్నదని, దానికి సంబంధించి మూడు జిల్లాలలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్శిటీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉందన్నారు.

ఈ ప్రక్రియలకు సంబందించి 6-11-18 లోపుల ఉపాధ్యాయుల ఫారం 19 నింపి పంపాలన్నారు. వీటికి సంబంధించిన డ్రాఫ్టు ఎలక్టోరల్ రోల్స్ 20-12-18 లోపల తయారుచేయడం అవుతుందని 1-1-2019న ఎలక్టోరల్ రోల్స్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగుతుందన్నారు. 1-1-19 నుండి 31-1-19 లోపల క్లైయిన్స్ మరియు అబ్జెక్షన్‌లను పరిశీలించడం జరుగుతుందని, 15-2-19న రోల్స్ ప్రచురణ, 20-2-19న తుది జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు.

ఏమైనా సందేహాలు, సలహాలు, సూచనలను అందచేస్తే ఎలక్షన్ కమిషన్‌కు వ్రాయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయ ఎలక్షన్ సూపరింటెండెంట్ మూర్తి, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు కర్రి రామిరెడ్డి (కాంగ్రెస్), పక్కి దివాకర్ (వైసిపి), కె. లోకనాదం (సిపిఎం) ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు షేక్ సబ్జి, ఆర్‌కె ప్రసాద్. సిహెచ్ విశ్వమూర్తి, పి. ఉమామహేశ్వరరావు, ఎస్. రమణ, ఆర్. రాంబాబు, టిఎస్‌వి ప్రసాదరావు, ఎన్. సూర్యప్రకాష్, టి. గోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులు సద్వినియోగం చేసుకోండి

## ఉపముఖ్యమంత్రి చినరాజప్ప



పెద్దాపురం: పెద్దాపురం పట్టణానికి రూ,. 2 కోట్ల 75 లక్షలు ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులు మంజూరు అయ్యాయని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం చైర్మన్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మున్సిపల్ కమీషనర్ బి.ఆర్. శేషాద్రి ఇంజనీర్లతో మంత్రి సామవేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అహ్లాదకరమైన పట్టణంగా మార్చడాని కి అవసరమైన నిధులు సమకూర్చడం జరిగిం దని ఇందులో భాగంగానే నిధులు మంజూరు చేశారని తెలిపారు.

త్వరలో ఈ నిధులతో ఎస్‌సి కాలనీల్లో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేపట్టి రెండు నెలల్లో పూర్తిచేయాలని , పిదప మరో రూ. 3 కోట్లు నిధులు వస్తాయని తెలిపారు. డిసెంబర్‌కల్లా అభివృద్ధి పనులు నూరుశాతం పూర్తిచేయాలని ఆ విధంగా చర్యలు తీసు కోవాలని మున్సిపల్ చైర్మన్‌ను ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి ముందు మున్సిపల్ సెంటర్‌లో ఉన్న అన్నాక్యాంటిన్‌ను తనిఖీ చేశారు. భోజన పదార్థాలను పరిశీలించి భోజనం చేస్తున్న వారిని వారియొక్క అభిప్రాయాల్ని తెలుసుకున్నారు. ప్రజలు మంత్రికి రూ. 5లకే తృప్తిగా భోజనం చేస్తున్నామని తెలిపారు.

**మిర్యాల పద్మరాజుకు శ్రద్ధాంజలి**

పెద్దాపురం మండలం వైఎస్ఎంపిపి మిర్యాల పద్మరాజు శుక్రవారం మృతిచెందిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి చినరాజప్ప పద్మరాజు స్వగ్రా మమైన మర్లావలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మంత్రి వెంట ఎంపిపి గుడాల రమేష్, మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, గుడా సంస్థ సభ్యుడు ఎలిశెట్టి నాని, కమ్మిల సుబ్బారావు, కొత్తెంకోటి, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద దర్నా



భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం రేవిడి లో రొయ్యల ఫీలింగ్ ఇండస్ట్రీ వారి వ్యర్ధాలు నేరుగా చెరువులోకి వదిలేయడం వల్ల చెరువు చేపలను పండిస్తున్న రెండువందల మంది మత్స్యకారుల చేపలు చనిపోయాయి. అధికారులు ఘటన జరిగి 4 రోజులు ఐనా ఇప్పటివరకు వెళ్లి పరిలించలేదని జనసేన నాయుకులు ఆలీవర్ రాయి ఆరోపించారు బుధవారం లోపు యాజమాన్యం నష్టపరిహారం చెల్లించకపోతే ఆందోళన కి దిగుతామని అన్నారు.దీనిపై శనివారం ఉదయం తహసిల్దార్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించారు.ఇందులో జనసేన పార్టీ నాయుకులు సి.పి.ఎం నాయుకులు ఆర్. ఎస్.ఎన్. మూర్తి నర్సింగరావు మత్స్యకారులు హెచ్చరించారు.

# జగన్ నవరత్నాలతోనే నవోదయం

● జగనన్న నినాదంతో 'దక్షిణ'లో గడపగడపకూ వైఎస్ఆర్ సీపీ ● సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు
● వీధులలో సమస్యల విలయతాండవం ● ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం



ద్వారకానగర్ : జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భావి తరాలకు లబ్ధి చేకూరే విధంగా నవరత్నాలు సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ క్షుణ్ణంగా తెలుసుకోవాలని కళా ఆసుపత్రి అధినేత, దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి తెలియజేశారు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకూ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార దిశగా సూచనలు చేయాలనే రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమాన్ని చేపడుతున్నామని డాక్టర్ పి.వి. రమణ మూర్తి తెలియజేశారు. స్థానిక 27వ వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు ఆధ్వర్యంలో గొల్లలపాలెం, శెట్టి బలిజ వీధి, ఆర్.టీ క్లబ్ ఏరియాలలో గడపగడపకూ నవరత్నాలు కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి హాజరైన దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త పైడి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పాలకులు ప్రజలను దోచుకుంటున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రజా సేవకంటే వారి వారి స్వీయవ్యాపారాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. వార్డులలోని వీధి పర్యటనలు చేస్తున్నప్పుడు తాను స్వయంగా ప్రజా సమస్యలు వింటున్నానని, పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని ఆయన దుయ్యబట్టారు. రానున్న కాలంలో జగనన్న నవరత్నాలతో నగరంతో పాటు ప్రజలు కూడా నూతన నవోదయాన్ని చూస్తారని, అటువంటి మహా నాయకుడిని మనందరం రానున్న ఎన్నికలలో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, నగర యూవజన విభాగం అధ్యక్షుడు కొండ రాజీవ్ గాంధీ, పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి లండా రమణ, పెంటకోట నాగరాజు , ఎం. కన్నారవు, ప్రేమ్ మాస్టర్ , రాము మాస్టర్ , పీ బాబురావు , శ్రీనివాస్ , వీరు బాబు, కె. సుందరం , ఈ. శ్రీను , ఈ. శేఖర్ , తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరై హారతులు పట్టారు.



# ఉత్సాహంగా కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.కె.రాజు



విశాఖపట్నం: దర్మానగగర్ లో గల ఆశీర్వాద కళ్యాణమండపం జరుగుచున్న మూడవ రాష్ట్ర సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ ఉత్సాహంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీ.వి.రవిరాజు, టాస్క్ ఫోర్స్ ఏ.సీ.పీ. ఐ చిట్టిబాబు వైజాగ్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వకర్త కె. కె.రాజు, కె. జీ. హెచ్ సుపర్డెంట్ జీ.అర్జున్ బిజేపీ నాయకులు రామకోటయ్య , బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు విశ్వేశవర రావు పాల్గొన్నారు. ఈ కార్యమం లో 35 వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుమూరి సతీష్, తదితరులు పాల్గన్నారు

## కామాక్షి ఆలయంలో దసరా ఉత్సవాలు

అనకాపల్లిః పట్టణంలో గవరపాలెం నిదానం దొడ్డిలో ఉన్న కామాక్షి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షులు నాగోజు అప్పారావు, అమలాపురం బ్రహ్మానందం కోశూరు మన్మదరావు, సమక్షంలో ఈ కరపత్రాల ఆవిష్కరణ నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో సాంప్రదాయం ప్రకారం హరికథలు, కూచుపూడి నాట్య ప్రదర్శనలు సాంఘిక నాటకం ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలతో పాటు అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని కార్యక్రమం వీనా వాయిద్యం నిర్వహించడం జరుగుతుందని ఈసందర్భంగా అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. సాంప్రదాయ పద్దతిలో 50 ఏళ్లుగా ఈ ఆలయంలో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, విజ్ఞప్తి చేసారు. ఉపాధ్యక్షులు దవళేశ్వరరావు, నర్సింహాచారి, వానపల్లి కోటీశ్వరారావు, ముత్తుర్తి ఆంజనేయా చారి, ప్రధాన కార్యదర్శి వానపల్లి కోటీశ్వరరావు, కోశాధికారి లోవరాజు, కిల్లార శ్రీనివాసరావు మానేపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కాలిపోయిన బాధితులకు సరుకులు పంపిణీ



భీమునిపట్నం: భీమిలి డివిజన్ 22వ వార్డు ఎగువపేట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు కాలిపోయిన కుటుంబాలను భీమిలి డివిజన్ టీడీపీ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ చేశారు. స్థానిక ఎగువపేటలో షార్ట్ సర్క్యూట్ వలన మొల్ల దానమ్మ, వాడమొదలు పోలమ్మ ఇల్లులు కాలిపోయి సుమారు ఏబై వేల రూపాయుల ఆస్తి నష్టం జరిగింది. దాంతో భీమిలి డివిజన్ టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, కిరాణా సామగ్రి , దుస్తులు పంపిణీ చేశారు. వీరిరువురికి హౌసింగ్ స్కీం లో ఇల్లు మంజూరు చేయించి తద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామని డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవ కుమార్, పుక్కళ్ళ లక్మి కుమారి, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, కొక్కిరి అప్పన్న, కంచెర్ల.కామేష్, అప్పికొండ.నూకరాజు, రాజగిరి రమణ, వంశీ, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే గ్రామదర్శిని

రాజాంః నేడు ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని మానవాళి అభివృద్ధి దశలో నడవాలని తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోండ్రు మురళి పేర్కొన్నారు.

రాష్ట్రం చాలా క్లిష్ట పరిస్థితులలో ఉన్న విషయం అందరికీ తెలిసినప్పటికీ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం ప్రజల అభ్యుదయానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అద్భుతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు, గ్రామ పరిపాలనా సౌలభ్యానికి గ్రామదర్శిని ఇందుకు చక్కటి మార్గమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన నాలుగున్నరేళ్లలో తెదేపా అనేక సంక్షేమ పథకాలను అందించిందని, దీంతో అప్పుల్లో ఉన్న రాష్ట్రం అనేక విధాలా అభివృద్ధి చెందిందని అన్నారు.



*తూ.గో.జిల్లా తొండంగి మండలం ఎ.కొత్తపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు(యూనిఫామ్స్)ను మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ యడ్ల బేతాళుడు(రాజా) శనివారము పంపిణీ చేసారు*

# వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 3వ వార్డులో నవరత్నాలు కరపత్రికల పంపిణి



విశాఖపట్నం: శనివారం తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నవరత్నాలు కార్యక్రమం 3వ వార్డు హనుమంతువాక పరిసరాల్లో క్రాంతి నగర్‌లో ఉదయం 7.30ని నుండి 10 గంటల వరకు జరిగింది. జగన్మోహనరెడ్డి సిఎం అయిన వెంటనే చేపట్టే సంక్షేమపథకాలు నవరత్నాలు అనే కరపత్రిక రూపంలో ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అందచేశారు. ప్రతిఒక్కరికి ఇల్లు, విద్య, వైద్యం అందుబాటులో ఉండే విధంగా నవరత్నాలు కార్యక్రమం రూపొందించారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పతివాడ కనకరాజు, వైదా నారాయణ, సురేష్‌కమల్, తమ్మినాయుడు, దూళిరఘు, నాగేశ్వరరావు, ప్రసాద్, ముద్దం కృష్ణ, అల్లంపల్లి రాజుబాబు, ఆలీ నాయుకులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పధకానికి రూ.1,00,000/- విరాళము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం జిల్లా వాస్తవ్యులు సి.నర్సింహరావు రూ 1,00,000/- విరాళమును ఏసి ఈరంకి.జగన్నాధరావుకి అందజేసి ప్రతీ సంవత్సరం దానిపై వచ్చు వడ్డీతో వైశాఖ శుద్ద ఏకాదశి నాడు వెంకట్రావు,మలిఖార్జునరావుల పేరున అన్నదానం జరిపించవలెనని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పియస్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన కోస్టల్ డిఐజి నవదీప్

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివార్ని రాజమహేంద్రవరంకు చెందిన కోస్టల్ డిఐజి నవదీప్ దంపతులు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర ఆలయ మర్యాదలతో ఘన స్వాగతము పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అనంతరం ఈవో జితేంద్ర శ్రీ స్వామివారి ప్రసాదాన్ని, జ్ఞపికను అందజేశారు.

## ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

అనకాపల్లిః మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిర్మించిన ఇళ్లలను అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లను హౌసింగ్ అధికారులను ఆదేశించారు. 2019 జనవరి 1 నాటికి లబ్ధిదారులు ఈ ఇళ్లలో గృహప్రవేశం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు చేపట్టాలని, విజ్ఞప్తి చేసారు. ఆయనతో పాటు, ఆర్డీవో సూర్యకళ, ఎమ్మార్వో రాణి, తెలుగుదేశంపార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల శ్రీనివాసరావు, ఎంపిపి వెంకటసావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 10నుండి దసరా ఉత్సవాలు



రాజాంః ఘనంగా నవదుర్గా అమ్మవారి 29వ వార్షికోత్సవాలు ఈ నెల 10 నుంచి ప్రారంభించనున్నట్లు ఆలయ ఈఓ శ్యామలరావు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు 18వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దుర్గాలయంలో ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా 9 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. భక్తులు నవదుర్గ, జ్ఞానసరస్వతి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులుపడకుండా సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని దేవాలయ పర్యవేక్షకులు, జై గురుభవాని గురు దాసరి అప్పారావు, శాశ్వత ధర్మకర్త వానపల్లి నరసింగరావు, అర్చకులు వేమకోటి రవి కిరణ్ శర్మ, రంప రామచంద్ర శర్మ పేర్కొన్నారు.

# ఎస్డీఐ విద్యార్థికి జాతీయ అవార్డు



విశాఖపట్నం: ఈ నెల 2 నుండి 5 వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ నైపుణ్య పోటీలలో శితలీకరణ విభాగంలో ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన పట్నాల వేణుగోపాల రావు ప్రథమ స్థానంలో నిలచి బంగారు పతకం సాధించినట్లు సంస్థ ప్రిన్సిపాల్ సి.వి.నరసింహ దాసు ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం నాడు ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి సహాయ మంత్రి అనంతకుమార్ హెగ్డే చేతులమీదుగా అవార్డుతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి కూడా అందుకున్నారని తెలిపారు. తద్వారా 2019లో రష్యాలో జరిగే అంతర్జాతీయ పోటిలో దేశానికి ప్రాతినిధ్యం వహించే అదృష్టం దక్కిందని ఆనందం వ్యక్తంచేస్తూ, అభినందనలు అందించారు.

శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడిన తరగతులకు చెందిన వేణుగోపాలరావు శితలీకరణలో ఐ.టీ.ఐ చేసి, స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో 2 నెలల తదుపరి శిక్షణ పొంది హైదరాబాదు వోల్టస్ కంపెనీ ఉద్యోగం సంపాదించారు. తను పొందిన శిక్షణ, జిల్లా, రాష్ట్ర, క్షేత్రీయ, జాతీయ పోటిలలో గెలుపొందేలా, ప్రత్యేక శ్రద్ధతో తదుపరి తర్ఫీదు ఇచ్చిన సంస్థకు ఎంతో ఋణపడి వుంటానని, కృషి, పట్టుదలతో విజయం సాధించడానికి వెనుకబాటుతనం అడ్డురాదని తను ఇతరులకు ఆదర్శం అయినందుకు చాలా ఆనందంగా వుందని వేణుగోపాలరావు తెలియజేశారు.

### అత్యాధునిక మోడల్స్, అన్ని హంగులతో

# ప్రాఫిట్ షూ కంపెనీ నేడే ప్రారంభం

**అన్ని వర్గాల వారికి కొత్త కొత్త వెరైటీలు అందిస్తాం .. అమెరికన్ టెక్నాలజీతో షూ కంపెనీల చరిత్రలో కొత్త పంథా**




విశాఖ సిటీః ప్రాఫిట్ షూ కంపెనీ వారు అధునాతన సాంకేతిక కలిగిన పాదరక్షల వ్యాపారమే ధ్యేయంగా నేడు విశాఖ జగదాంబ సెంటర్‌లో అన్ని హంగులతో నూతన షోరూంను ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్ రెడ్డి తెలియజేశారు. జగదాంబ సెంటర్‌లో వ్యాపార, రాజకీయ ప్రముఖులచే నేడు ప్రారంభిస్తున్నందుకు మిక్కిలి సంతోషంగా ఉందని నూతన షోరూంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదరక్షల (షూ మార్ట్ కంపెనీలలో) నూతన విప్లవాన్ని తీసుకువచ్చేందుకు 1992లో ప్రాఫిట్ షూ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బివిఎస్ కోటేశ్వరరావు ఈ కంపెనీని ప్రారంభించారని, అప్పటి నుండి వివియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక, సాంకేతికతతో కూడిన మెడికేటెడ్, క్రీడలకు అవసరమైన చెప్పులను, షూలను అందిస్తూ ఆంధ్ర, తెలంగాణ , కర్ణాటక రాష్ట్రంతో కలిపి వందకు పైగా షోరూంలను స్థాపించడం జరిగిందన్నారు. మరికొద్ది రోజుల్లో కాకినాడలో కూడా కొత్త షోరూం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. నేడు ప్రారంభించబోయే ప్రాఫిట్ షోరూం కూడా జగదాంబ సెంటర్‌లో 1994వ సం.రలోనే ఏర్పాటు చేశామని, అయితే , మారుతున్న కాలానికి అనుకూలంగా షోరూంను అత్యాధునిక డిజైన్‌లతో వినియోగదారుల మనసు దోచే విధంగా అన్ని హంగులతో గ్రౌండ్ ఫ్లోర్ మొదటి అంతస్తు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. చిన్నపిల్లల నుండి అన్ని వయసుల వారికి పాదరక్షలు, స్కూలు మరియు ట్రావెల్ బ్యాగ్స్, లేడీస్ హ్యాండ్ బ్యాగ్స్, కాస్మోటిక్స్ మరియు స్త్రీ, పురుషులకు 11, 12, 13 స్పెషల్ సైజ్ చెప్పుల్స్ లభిస్తాయని తెలియజేశారు. ప్రాఫిట్ షూ కంపెనీ యొక్క గొప్పతనం గురించి ఆయన మాట్లాడుతూ అమెరికా వంటి అగ్రదేశాల టెక్నాలజీతో ఏబీఓ కంపెనీ వారి సహకారంతో అన్ని వయసుల వారి పాదాలకు అనుకూలమైన అవసరమైన టెక్నికల్ నాణ్యతతో కూడిన పాదరక్షలు ప్రాఫిట్ షూ వారి ప్రత్యేకత అని, తక్కువ ధరలకు అందించడమే ధ్యేయంగా ముందుకొస్తున్నామని తెలియజేశారు. ప్రాఫిట్ షోరూం నేటి ఉదయం 10 గంటలకు రాష్ట్ర భవనాలు మరియు రహదారుల మంత్రివర్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు ప్రారంభిస్తారన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేస్తారని, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మొదటి అంతస్తును ప్రారంభిస్తారని, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు వ్యాపారాన్ని ప్రారంభిస్తారని, మొదటి కొనుగోలుదారునిగా భవన యజమాని వరహా నరసింహారావు కొనుగోలుతో వ్యాపారం ప్రారంభం అవుతుందని తెలియజేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.ఎస్. కోటేశ్వరరావు, డైరెక్టర్ బోడిపూడి తేజ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో ఏరియా మేనేజర్లు వెంకట రావు, దుర్గారావు, బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు, మార్కెటింగ్ మేనేజర్ అమన్‌చంద్ తెలియజేశారు.



విశాఖ నిజి శోటాకన్ స్పోర్ట్సు కరాటే అస్సోసియేషన్ ఆధ్వర్యంలో నవంబరు 3, 4 తేదీలలో జరుగు నిజి శోటాకన్ స్టేటు ఓపన్ కరాటే చాంపియన్ షిప్ 2018 కప్పును అసోసియేషన్ చైర్మన్ సినీ హీరో సుమన్ ఆవిష్కరణ చేశారు. సీతమ్మధారలో వి జే ఏఫ్ వినోద వేదికలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్సు ఏంతగానో వుపయోగకరంగా వుంటాయన్నారు .అందులో కరాటే పాత్ర చాలా వుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ముఖ్యంగా మహిళలకు కరాటే అవసరం ఏంతైనా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు మళ్ల విజయ ప్రసాద్, శాసనమండలి సభ్యుడు పిఎన్.మాధవ్, అసోసియేషన్ ప్రెసిడెంటు ఎస్‌పియండి నాయుడు (కరాటే నాయుడు ) తడితరులు పాల్గొన్నారు .

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

అమరావతి: జనసేన పార్టీలో వెనుకబడిన వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్... ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వలసలు వెళ్లిన వారిని తిరిగి సొంత ప్రాంతానికి తీసుకు రావటమే తన లక్ష్యమ న్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రణాళికను మేనిఫెస్టోలో పొందుపరుస్తామని తెలిపారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




## విండీస్‌పై కోహ్లీసేన

# అతిపెద్ద విజయం

**ఇన్నింగ్స్ 272 పరుగుల తేడాతో కరీబియన్ జట్టు ఓటమి**

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పృథ్వీషా**

రాజ్‌కోట్: టీమిండియా మరోసారి దుమ్మురేపింది. తొలి టెస్టులో వెస్టిండీస్‌ను ఇన్నింగ్స్ 272 పరుగుల తేడాతో చిత్తుచేసింది. కోహ్లీసేన స్వదేశంలో ఆడిన చివరి నాలుగు మ్యాచుల్లో మూడింట్లో ఇన్నింగ్స్ తేడాతోనే విజయాలు సాధించడం గమనార్హం. ఇంగ్లాండ్ సిరీస్‌లో ఘోర పరాజయం పాలైన టీమిండియాకు ఈ విజయం కాస్త ఊరట కలిగించేదే. ప్రపంచ నంబర్ వన్ భారత్‌కు విండీస్ వీసమెత్తు పోటీనీ ఇవ్వలేకపోయింది. అటు బౌలింగ్ ఇటు బ్యాటింగ్‌లో చేతులెత్తేసింది. తొలి ఇన్నింగ్స్‌లో పృథ్వీషా (134), పుజారా (86), కోహ్లీ (139), రిషబ్ పంత్ (92), రవీంద్ర జడేజా (100 నాటౌట్) పరుగుల వరద పారించిన సంగతి తెలిసిందే. దాంతో కోహ్లీ 649/9 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. తర్వాత బ్యాటింగ్ ఆరంభించిన విండీస్ 181 పరుగులకే కుప్పకూలి ఫాలోఆన్ ఆడింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (5/57), రవీంద్ర జడేజా (3/35) చెలరేగడంతో ఫాలోఆన్‌లో 196 పరుగులకు ఆలౌటైంది. విండీస్ ఓపెనర్ కీరన్ పావెల్ (83; 93 బంతుల్లో 8స4, 4స6) ఫర్వాలేదనిపించాడు. యువ పృథ్వీషా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

స్పిన్ మాయాజాలం..

విండీస్ మూడోరోజు, శనివారం ఓవర్ నైట్ స్కోరు 94/6తో ఆట ఆరంభించింది. కీమో పాల్ (47), రోస్టన్ ఛేజ్ (53) కాసేపు చక్కగా ఆడారు. ఈ జోడీని విడదీసేందుకు భారత్ మరో 53 పరుగుల వరకు వేచిచూసింది. ఈ క్రమంలో జట్టు స్కోరు 147 వద్ద కీమోపాల్‌ను ఉమేశ్ ఔట్ చేయడంతో వికెట్ల పతనం మొదలైంది. 181కి విండీస్ బ్యాట్స్‌మెన్ చాపచుట్టేసి ఫాలోఆన్ ఆడారు. ఆ తర్వాత కరీబియన్ జట్టును టీమిండియా స్పిన్నర్లు కుదురుకోనివ్వలేదు. కుల్‌దీప్ (5/57), రవీంద్ర జడేజా (3/35), అశ్విన్ (2/71) పది వికెట్లు పడగొట్టారు. విండీస్ ఓపెనర్ కీరన్ పావెల్ (83; 93 బంతుల్లో 8/4, 4/6) ఒక్కడే కాస్త పోరాడాడు. మిగతా అందరూ స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. స్పిన్నర్ల ధాటికి ఫాలోఆన్‌లో ప్రత్యర్థి జట్టు 196 పరుగులకు కుప్పకూలింది. రెండో టెస్టు హైదరాబాద్‌లో జరగనుంది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com